జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్ధిపేట
శనివారం | 13 | జూన్ | 2026 | పేజీలు : 6



## అతివేగం అస్సలు వద్దు

### రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జూన్ 12 (ప్రజాజ్యోతి):- అతివేగం, నిర్లక్ష్యం రోడ్డు ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రహదారి భద్రత నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ముగింపు కార్యక్రమం, రోడ్డు భద్రతా అవగాహన (అరైవ్ - అలైవ్) కార్యక్రమం తిరుమల మిగతా 2లో..

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుండాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి




6 లో



## చోరీకి కేరాఫ్ కాంగ్రెస్

- కుటుంబ భజన తప్ప ఇంకేం లేదు
- పేదల కోసం పనిచేస్తుంటే కడుపుమంట
- నాటి నరేంద్రుడి కళలు నేడు సాకారం
- మళ్ళీ మళ్ళీ గెలుస్తూనే ఉంటాం
- భారత్ ను విశ్వగురువుగా నిలుపుతాం
- ఎం.పి రఘునందన్ రావు

సిద్ధిపేట,జూన్ 12(ప్రజాజ్యోతి): మోడీ సర్కారు ఏం చేసినా వ్యతిరేకించాలనే కాంగ్రెస్ నైజం చూస్తున్న ప్రజలంతా మళ్ళీ మళ్ళీ బిజెపి సర్కారునే కోరుకుంటారని,రాబోయే ఎన్నికల్లోనూ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని మెదక్ పార్లమెంటు సభ్యులు మాదవనేని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 4399 రోజులు దాటి ముందుకి వెళుతుంటే కాంగ్రెస్ ఆగమాగం మిగతా 2లో..

## ప్రభుత్వ భూములు స్వాహా



కొండపాక,జూన్ 12 (ప్రజాజ్యోతి):- కబ్జాకు కాదేదీ అనర్వం అన్న చందంగా మారాయి కొండపాక మండలం దుద్దేడ ప్రభుత్వ భూములు. లొసుగులు అడ్డం పెట్టుకుని, అధికారులతో కుమ్మక్కై అందిన కాడికి దోచుకుని, అవసరమైతే వాటాలు పంచుకుని మరి బహిరంగంగా ప్రభుత్వ భూములను పట్టా భూములుగా చిత్రీకరించి అందినకాడికి దోచుకుని ఆర్థికంగా అందనంత ఎత్తుకు ఎదుగుతున్నారు దుద్దేడలోని ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారిలో కొంతమంది. అసలు విషయానికి వస్తే కోట్లాది రూపాయల మిగతా 5లో..



- మాఫియాగా మారిన ప్రజాప్రతినిధులు
- లొసుగులతో కోట్లు స్వాహా
- కొమ్ము కాస్తున్న అధికారులు



## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా గంప శ్రీనివాస్

సిద్ధిపేటరూరల్ ,జూన్ 12 ,(ప్రజాజ్యోతి):రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం హైదరాబాద్లోని సామ సరస్వతీ గార్డెన్స్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన గంప శ్రీనివాస్ను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు గంప శ్రీనివాస్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు, వైశ్య సంఘం పెద్దలు తణుకు ఆంజనేయులు, కాసం నవీన్ కుమార్, సముద్రాల హరినాథ్, మంచాల శ్రీనివాస్, పోకల రాజేశం, కొత్తకొండ రాజు, పోశెట్టి శ్రీకాంత్ తదితరులు గంప శ్రీనివాస్ను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర స్థాయిలో వైశ్య సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని గంప శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.



# చోరీకి కేరాఫ్ కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి..

అవుతోందని, ఓటు చోరీ కాదు సీటు చోరీ అంటూ కొత్తరాగం అందుకుంటుంది, 1947 లో ఎవ్వరు ఈ దేశానికి ప్రధాని అన్న చర్చ వచ్చినప్పుడు ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన ఓటింగ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కు 16 ఓట్లు వస్తే పక్కన పెట్టి ఒక్క ఓటు వచ్చిన నెహ్రూ నామినేటెడ్ పి ఎం అయినప్పుడు కాంగ్రెస్ సీటు చోరీకి కేరాఫ్ అడ్రస్ అన్న విషయాన్ని అర్థం అయిందన్నారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ కు నెహ్రూ కుటుంబం గొప్ప అనే భజన తప్ప స్వాతంత్ర్య సంగ్రామ ఉద్యమ కారులను కనీసం గుర్తు చేసుకునే విధంగా ఒక్కరి పేరును పెట్టేందుకు కాంగ్రెస్ మనసు ఒప్పలేదన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని గౌరవించలేదని, స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజు నుండే ప్రజా స్వామ్యాన్ని కూని చేసే విదంగా వ్యవహరించిందని, సంగ్రామ వీరులు సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ వంటి మహనీయులు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు మనసు ఒప్పలేదన్నారు. కాంగ్రెస్ కు ఒక్క కుటుంబ భజన తప్ప ఏమీ చేతకాదని,ఎమర్జెన్సీ, అడ్డదారిలోకి అధికారం తప్ప ఏమి రాదన్నారు.కాంగ్రెస్ మలినాలను కడుగుతూ భారత్ ను విశ్వగురువుగా మార్చేందుకు కృషి చేస్తుంటే కాంగ్రెస్ కు అసలు నచ్చడం లేదన్నారు. పేదల కోసం బిజెపి పని చేస్తుంటే కాంగ్రెస్ కు ఏడుపు కామన్ అని,2004 నుండి2014 వరకు ప్రభుత్వాలను కూల్చి,కుంభకోణాలు చేసి ప్రజల చేత ఛీత్కారానికి గురయ్యారన్న విషయాన్ని మరిచిపోతున్నారని,ఎన్నో ఒడిదుడుకులకు లోనవుతున్నా దేశాన్ని గొప్పగా తీసుకుపోతున్న వ్యక్తి మోడీ అన్నారు.మోడీని ఏం చేసినా కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని, సర్ ,జిఎస్ టి, మహిళా బిల్లు, డి లిమిటేషన్ అన్నింటిని వ్యతిరేకించటం ఇందులో భాగమే అన్నారు. కాంగ్రెస్ అవినీతి పునాదుల మీదఎదిగిందని తాము చెప్పటం లేదని, ఢిల్లీ నుండి విడుదల అయ్యే డబ్బులు పేదలకు అందకుండా ఎటు పోతున్నాయని నాటి ప్రధాని రాజీవ్ గాంధీ మాట్లాడారని, కానీ నేడు ఉపాది హామీ పథకం నిధులు కూడా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వేస్తున్న ఘనత బిజెపిదన్నారు.నాడు చికాగో సభలో నరేంద్రుడు భారత దేశం ప్రపంచానికి విశ్వగురువు కానుందని చెప్పిన మాటలు నేడు ప్రధాని నరేంద్రుడు సాకారం చేస్తున్నాడన్నారు. సుసంపన్న దేశాల్లో భారత్ 12 వ స్థానం నుండి నేడు ప్రపంచంలో నాలుగవ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. దేశంలోని 83 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తూ, 2030 వరకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుండటం చూస్తుంటే ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి, దూరదృష్టిని అద్దం పడుతుందన్నారు. ఒకనాడు ఉన్నత విద్యానిలయాలుగా నిలిచిన నలంద, తక్షశిలల పునరుద్ధరణ కోసం పాటు పడుతున్న గొప్ప వ్యక్తి నరేంద్రుడు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని లేని పక్షంలో మళ్ళీ మళ్ళీ కూడా అధికారంలోకి వస్తామని,ప్రజల సేవలో ఉంటామన్నారు.చదువు రానోళ్లు కూడా ఎక్స్ లో పోస్టులు చేస్తున్నారని, కాంగ్రెస్ కుంభకోణాలు, బిజెపి చేసిన మంచి పనుల పై చర్చకు ఎవ్వరొచ్చినా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ముక్త భారత్ ముమ్మాటికి సాధ్యమని,ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న పార్టీ బిజెపి మాత్రమే అని, ఇప్పటికే 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయని, రాబోయేరోజుల్లో దేశం మొత్తం కాషాయమయం కావటం తధ్యమని, 2040 నాటికి భారత్ ప్రపంచానికి విశ్వ గురువుగా నిల్వటం ఖాయమన్నారు.

### జర్నలిస్టుల పట్ల చులకన భావం.......

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల చులకన భావంతో ముందుకు వెళుతుందని ఎం.పి రఘునందన్ రావు ఆరోపించారు. జర్నలిస్టులకు దక్కాల్సిన హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసేలా ముందుకు సాగుతుందన్నారు. ఒక వైపు టెక్నాలజీకి కేరాఫ్ రాజీవ్ గాంధీ అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు ప్రస్తుత డిజిటల్ యుగంలో సర్క్యులేషన్ పేరుతో కార్డులు ఇవ్వకుండా జి ఓ లు ఇవ్వడం సిగ్గుచేటన్నారు.నాడు జర్నలిస్టులకు ట్రిబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేస్తే,ఈ సర్కారు ఉన్న కార్డులు తీసివేస్తున్నారని ,పద్దతి మార్చుకోవాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, సొప్పదండి విద్యాసాగర్, అంబటి బాలేష్ గౌడ్, చింత సంతోష్ కుమార్, తుంగ కనకయ్య, పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం,గోనె మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం అస్సలు వద్దు

మొదటి పేజీ తరువాయి..

గార్డెన్స్ లో శుక్రవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోలీస్, రవాణా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంరాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమం అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు.వేగంగా , నిర్లక్ష్యంగా, మొబైల్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపటం మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.రోడ్డు ప్రమాదంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి,అజారుద్దీన్ ల కుమారులు గతంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, వారు శోకం తీరనిదన్నారు.డ్రగ్స్ తీసుకుంటే యువత ఎలా చెడిపోతుందో చూశామని,పిల్లల పెంపకం ,చదువుకునే సమయంలో తల్లితండ్రులు గమనిస్తూ ఉండాలని,బాధ్యత పట్ల కొంచెం నిర్లక్ష్యం వహిస్తే పిల్లలు





తప్పుదారి పట్టే అవకాశం ఉందన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.పిల్లలు ఏం చేస్తున్నారని రోజు పరిశీలిస్తుండాలని, అప్పుడే పిల్లలు క్రమశిక్షణ తో పెరుగుతారన్నారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపొద్దని, మొబైల్ మాట్లాడాల్సి వస్తే పక్కకు ఆపి మాట్లాడాలని,మద్యంసేవించి వాహనం అస్సలు నడపొద్దన్నారు.డ్రగ్స్ తో సమాజంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,మత్తుకు దూరంగా ఉంటూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హుస్నాబాద్ రాష్ట్రంలోనే ముందు వరుస లో ఉండాలని ఆకాంక్షించారుపర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని,రాబోయే వర్షాకాలంలో అందరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరంఆటో డ్రైవర్లకు యూనిఫాం ,వాహనదారుల సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, సిపి రష్మీ పెరుమాళ్,మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కడవేర్గు సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ కు ఘన సన్మానం



చేర్యాల,జూన్ 12(ప్రజాజ్యోతి): చేర్యాల మండలం కడవేర్గు గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన తాళ్లపల్లి రమేష్ కు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సర్పంచ్ రమేష్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకులు రాజకీయాల్లో రాణించడం అభినందనీయమ న్నారు. కడవేర్గు గ్రామ సర్పంచ్గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ ,తన పరిపాలనతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని రమేష్ కు మహాసభ తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.తనను ఘనంగా సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిదులకు సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కడవేర్గు గ్రామ సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభకు చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత



ములుగు,జూన్ 12 (ప్రజా జ్యోతి)పశువులను తరలిస్తున్న కంటైనర్ను ములుగు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలిం చారు. శుక్రవారం ఉదయం ములుగు ఎస్సై రఘుపతి సిబ్బందితో కలిసి ములుగు చౌరస్తా రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న క్రమంలో సిద్దిపేట వైపు నుండి హైదరాబాద్ వెళ్తున్న ఓ కంటైనర్ ను అనుమానం వచ్చి తనిఖీ చేయగా కంటైనర్ లో సుమారు 84 పశువులను అక్రమంగా నిర్బంధించి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.పశువులను తీసుకొని వెళుతున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు సర్వర్,ఇస్తేకర్,వాజిద్ లను అదుపు లోకి తీసుకొని ప్రశ్నించగా సంగారెడ్డి కి చెందిన కంటైనర్ యజమాని రఫిక్ అని విజయవాడ హనుమాన్ జంక్షన్ నుండి పశువులను హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిపారని అన్నారు.




# ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత

### ప్రతి ఒక్కరు కాటన్ సంచులను వాడాలి
### ప్లాస్టిక్ వస్తువులు విక్రయించిన వినియోగించిన చర్యలు తప్పవు
### దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్, శ్రీరామ్ సంగీత - రవీందర్




దుబ్బాక ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి): మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిర్మూలన అత్యవసరమని, దాని నియంత్రణకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వివిధ దుకాణదారులు, హోటల్ నిర్వాహకులు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, దాని నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల కలిగే అనర్థాలను వారికి



వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ దుబ్బాక సాధనలో భాగంగా మున్సిపాలిటీలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు వాడవద్దని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార, కాటన్ సంచులను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్న వ్యాపారుల నుంచి మొదలుకొని పెద్ద వ్యాపారుల వరకు ప్లాస్టిక్ బ్యాగులను వినియోగదారులకు అంటగడుతున్నారని, ప్రధాన వీధుల్లో, శివారు ప్రాంతంలో చెత్త కన్నా ప్లాస్టిక్ బ్యాగులు, గ్లాసులు, వస్తువులే ఎక్కువగా కనబడుతున్నాయని తెలిపారు.రానున్న నెల రోజుల్లో పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల విక్రయాన్ని, వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్లాస్టిక్ వస్తువులు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫంక్షన్ హాల్స్ లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల స్థానంలో స్టీల్ పాత్రలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఆస సులోచన, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు బాసటగా కాంగ్రెస్ పార్టీ




### బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత
### నూతన తాహసిల్దార్ కు సన్మానం
### మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్

దుబ్బాక ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి): నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ అన్నారు. శుక్రవారం రోజున 18 వ వార్డు చెందిన కారం కంటి యాదమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో సంతోషాన్ని నింపాడన్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.

### నూతన తాహసిల్దార్ కు సన్మానం

దుబ్బాక నూతన తాహసిల్దార్ గా మోతి సింగ్ బాధ్యతలు చేపట్టగా వారిని శుక్రవారం రోజున కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్



ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .... నూతన తహసిల్దార్ పార్టీలకు అతీతంగా విధులు నిర్వహించి ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్ , 20వ వార్డు ఇంచార్జ్ ఐరేని సాయి తేజ గౌడ్ , పిట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



## సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

తొగుట, జూన్ 12(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ప్రజలకు వారు చేసిన సేవలే చిరకాలం నిలిచిపోతాయని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుడి కందుల గ్రామంలోని రైతు వేదికలో బదిలీపై వెళుతున్న వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్, పంచాయతీ కార్యదర్శి రజని లకు గ్రామ సర్పంచ్ కన్నయ్యగారి లక్ష్మి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జీవితంలో బదిలీలు సహజమన్నారు. ఉద్యోగులు గ్రామాలలో చేసిన సేవలనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారన్నారు. రాత్రింబవళ్లు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగే ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామస్తులందరూ అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, ఉపసర్పంచ్ పర్శయ్య, వార్డు సభ్యులు, నూతన పంచాయతీ కార్యదర్శి రవి, మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, పరమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



దౌల్తాబాద్, జూన్ 12: (ప్రజా జ్యోతి) బదిలీపై వెళ్లిన మల్లేశం పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజురెడ్డి కి మల్లేశంపల్లి గ్రామ పాలక వర్గం, మహిళా సంఘాలు, మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్క యశోద, ఉప సర్పంచ్ గణేష్, మహిళా సంఘాల మహిళలు పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో బదిలీలు సహజమని, బాధ్యత యుతంగా విధులు నిర్వర్తించడం వల్ల ప్రజల మనసులలో నిలిచి పోతారని పేర్కొన్నారు. ఉద్యోగం అనేది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప బాధ్యత అని, ఆ అవకాశం రావడం గొప్ప అదృష్టం అని తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి గ్రామ అభివృద్ధి కి చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు రమేష్, నరేష్, అనిత, స్వప్న, గాదె కిరణ్, రేణుక, సాజిదా, వి ఓ ఎ అనిత, మహిళా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి



సిద్దిపేట అర్బన్, జూన్12(ప్రజాజ్యోతి): పంచాయతీ సిబ్బందికి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఛానల్ ద్వారా అకౌంట్లోకి వేతనాలు జమ చేయాలని పంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్సి లో గుర్తించాలని అన్నారు. జీవో నెంబర్ 51 సవరించి ప్రత్యేక స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం 20 లక్షలు ఇవ్వాలని కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల్ నరసయ్య, మహేష్, నాయకులు కనకయ్య, కనకవ్వ, ప్రభాకర్, లక్ష్మణ్, సమ్మయ్య, నర్సింలు, యాదయ్య, కొమురయ్య, రాజకుమార్, అండాలు, సాయన్న పాల్గొన్నారు.

# ఎఫ్‌పిసి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం



## ఫార్మర్ ప్రొడ్యూసర్ ఐదవ వార్షికోత్సవంలో

### డిడిఎం అఖిల్



దౌల్తాబాద్, జూన్ 12: ( ప్రజా జ్యోతి) ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సమావేశం నిర్వహించిన డి డి ఎం అఖిల్. శుక్రవారం మండల కేంద్రంలోని దౌ ల్తాబాద్, రాయపోల్ మండలాల ఎఫ్పీసీ ద్వారా ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం నాణ్యమైన ఆహార ఉత్పత్తుల తయారీతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీల ఎ ఫ్ పీ సీ ద్వారా ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నాబోర్డ్ డి డి ఎం అఖిల్ తెలిపారు. దౌల్తాబాద్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్పర్సన్ నర్రా కనకలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఐదవ వార్షిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎఫ్పీసీ రైతులకు ఇన్పుట్ సేవలు, అవుట్పుట్ మార్కెటింగ్ సేవలు, ఎంఎస్పీ సేవలను సమర్థవంతంగా అందిస్తోందని ప్రశంసించారు. ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం దౌల్తాబాద్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీకి రూ.37 లక్షల గ్రాంట్ మంజూరు చేసినట్లు తెలిపారు. డి పి ఎం వాసుదేవ్ మాట్లాడుతూ రైతులు లాభదాయకమైన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ ద్వారా ఏడాదికి రూ.2 లక్షలకు పైగా ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. తొలి నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ.4,200 చొప్పున ప్రోత్సాహకం ఉంది అన్ని తెలిపారు. సన్న రకం వరి సాగు చేస్తే ప్రభుత్వం అదనంగా రూ.500 ప్రోత్సాహకాన్ని అందిస్తోందని, వరి కొయ్యలను కాల్చకుండా ఎరువుగా వినియోగించాలని, అన్నారు.డీపీఎం వాసుదేవ్ మాట్లాడుతూ దౌల్తాబాద్ ఎఫ్పీసీ గత ఐదు సంవత్సరాల్లో రెండు మండలాల పరిధిలోని 46 గ్రామాలకు సేవలను విస్తరించిందన్నారు. సంస్థ రూ.14.8 లక్షల పెయిడ్-అప్ క్యాపిటల్, రూ.14.8 లక్షల ఈక్విటీ గ్రాంట్ను పొందడంతో పాటు రూ.2.33కోట్ల టర్నోవర్తో రైతులకు సేవలందిస్తోందని తెలిపారు. అలాగే ఎఫ్పీజీల బలోపేతం కోసం 20 గ్రూపులకు ఒక్కొక్కటికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.10.00 లక్షల గ్రాంట్ను సెర్ప్ ద్వారా అందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ , రాయపోల్ ఏపీఎం మహిపాల్ ఎఫ్పీసీ వైస్ చైర్పర్సన్ నాగమణి , సీఈఓ కనకరాజు , అకౌంటెంట్ మహేష్ , సీసీలు, వీఓఏలు, పాల్గొన్నారు.

# ఖమ్మం ఘటనపై నిందితుడికి కఠిన శిక్ష విధించాలి



సిద్దిపేట అర్బన్, జూన్ 12(ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట విశ్వహిందూ పరిషత్ (వి హెచ్ పి), బజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ గో రక్షక్ దళ్ రాష్ట్ర సభ్యుడు గ్యాదరి రాజారాం మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో జరిగిన ఈ దారుణ ఘటన సమాజం తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుని, నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు.మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నేరస్థులపై వేగవంతమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ బైరి మురళి, బోనాల శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, అజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



గజ్వేల్ జూన్ 12(ప్రజా జ్యోతి):విద్యార్థులు కష్టపడి చదివితే సాధించనిది అంటూ ఏమీ లేదని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ అన్నారు.సిద్దిపేట జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థిని, విద్యార్థులకు 10వ తరగతి,ఇంటర్ ప్రథమ, ద్వితీయ వార్షిక పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా వ్యాప్తంగా పదిమందిని ఎంపిక చేసి వారికి శాలువా, మేమెంటోతో అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు మామడ్యాల రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే సాధించనిది అంటూ ఏమీ లేదు అన్నారు.విద్యార్థి దశలోనే దశ, దిశ, నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం చదివినట్లయితే జీవితాంతం సుఖపడవచ్చున్నారు.పద్మశాలి కులములో చాలామంది భీద కుటుంబలు ఉన్నాయని, అణగారిన వర్గాలకు మేము మా సమాజ సేవా కార్యక్రమంలో భాగముగా వారికి చేయూతనిచ్చి మధ్యలో చదువు ఆపకుండా ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి కష్టపడి చదివి ఉన్నత పదవులు పొందాలన్నారు.కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. విద్యార్థి దశలో సమయం వృధా చేయకూడదని ఎన్ని కష్టాలు వచ్చినా, మధ్యలో చదువు ఆపకూడదని మీకేమైనా ఇబ్బంది ఉంటే మా సంఘాన్ని సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో లగిశెట్టి తేజస్విని 1000/994 సిద్దిపేట, చెప్యాల అక్షర 1000/989 గజ్వేల్,ఆడెపు స్నేహ 1000/988 సిద్దిపేట, ఇంటర్ ప్రథమ వార్షిక పరీక్షలు,సామల ప్రణయ్ సాయి 600/598 ప్రజ్ఞాపూర్, పదవ తరగతిలో వీరబత్తిని అనన్య మధుసూదన్ ప్రేమలత 600/578 సిద్దిపేట,బొమ్మ వైష్ణవి 600/577 చేర్యాల్, ఎల్లారం విశ్వేశ్వర్ 600/576 దుబ్బాక, సిహెచ్ రుచిత, శ్రీరంగుల రేష్మిత,సి.హెచ్. శిరీష, పాము వాజ్పేయి హుస్నాబాద్ కి మెమెంటు పాటు, అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిహెచ్.నర్సింలు,ఉపాధ్యక్షులు లెగిసెట్టి రాజు,పోగుల రాజు, రచ్చ రాం భాస్కర్ వీరబత్తిని జమునారాణి, కోశాధికారి రచ్చ రమేష్, సంయుక్త కార్యదర్శి పి.ఎల్. రామకృష్ణ ,పాము సందీప్, జోగు అరుణ, ప్రచార కార్యదర్శి ఎనుగపట్ల రాజేంద్రప్రసాద్, అమేజింగ్ సెక్రటరీ సామల సత్యనారాయణ, గడ్డమీది సురేష్, నూతి రమేష్ ,దూరం వేణు, రచ్చ దేవేందర్, ఇప్పకాయల వరప్రసాద్, బుల్లి మల్లేశం, చెప్యాల శేఖర్ గజ్వేల్, పద్మశాలి ఉద్యోగుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ప్రభుత్వ భూములు స్వాహా



మొదటి పేజీ తరువాయి..

భూములు స్వాహా అవుతున్నాయని బాధితులు చెబితే కానీ తెలుసుకొని స్థితిలో రెవెన్యూ అధికారులు ఉండటం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ మేరకు పలువురు బాధితులు భూ మాఫియా ఆగడాల పై కలెక్టరేట్ లో పిర్యాదు ఇచ్చే స్థాయికి వెళ్లిందంటే ఇందులో ఏంతమంది భాగస్వామ్యం అయ్యారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కబ్జాకు కాదేదీ అనర్హం అన్న చందంగా దుద్దేడ లో సాగుతున్న భూ మాఫియా లీల పై భాదితులంతా కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించి వినతి పత్రం అందించారు.

## కబ్జాలో ప్రభుత్వ భూములు....

ప్రభుత్వ భూములన్నీ కబ్జాలో ఉన్నాయంటూ పలువురు భాదితులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు.వారి వివరాల మేరకు దుద్దెడ గ్రామం భూమాఫియా చెరలో చిక్కి ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దుద్దెడ కి చెందిన కొంతమంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి విచ్చలవిడిగా భూములు కబ్జా చేసి అన్యాక్రాంతం చేస్తున్నారని,దొంగ సర్వే నంబర్లు వేయడం ద్వారా ఒక సర్వే నంబర్ మరో భూమి సర్వే నంబర్ గా చూపి భూములను విక్రయిస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం చాలా ఏండ్ల క్రితం దళితులకు అసైన్డ్ చేసిన భూములను, గ్రామ కంఠం భూములు, సీలింగ్ యాక్ట్ కింద స్వాధీనం చేసుకున్న భూముల్ని బలహీన వర్గాలకు చాలా రోజుల క్రితం ఇచ్చిన పట్టా భూములను టార్గెట్ చేసి తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందిని తహసీల్దారులను మేనేజ్ చేసి రిజిస్ట్రేషన్లు మార్చి వెంట వెంటనే భూముల్ని ఇతరులకు విక్రయిస్తున్నారని,గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి పోర్టల్ లోని లొసుగులను ఆసరా చేసుకొని సాదాబైనామ నకిలీ కాగితాలను సృష్టించి ప్రభుత్వ భూములను సైతం విక్రయిస్తున్నారు తమ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఈ భూమాఫియాకు తహసీల్దారులు, తహసిల్దారు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది లంచాలకు మరిగి విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని . ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు, సీలింగ్ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతమవుతున్నా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ భూముల్ని అన్యాక్రాంతం కాకుండా కబ్జాకు గురి కాకుండా రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు లంచాలకు మరిగి ఇష్టారీతిన భూమాఫీయాకు సహకరిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని. ఫలితంగా తెలిసి తెలియక కోట్లాది రూపాయలు వెచ్చించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. భూమాఫియాకు చెందిన వ్యక్తులు ఒక సిండికేట్ గా ఏర్పడి పకడ్బందీగా ఈ వ్యవహారం నడిపిస్తున్నారని, గత దశాబ్ద కాలంగా ఈ వ్యవహారం యథేచ్ఛగా కొనసాగుతున్నదన్నారు.దుద్దెడ గ్రామానికి చెందిన ఈ భూ కబ్జాదారులు చేస్తున్న అరాచకాలకు అనేకమంది బలి అయిపోతున్నారని, ఒక ప్రాంత సర్వే నంబర్ను మరొక ప్రాంతంలో చూపి దుద్దెడ శివారులోని అనేక భూములను విక్రయించారని కోట్లాది రూపాయలు ఆర్జించారన్నారు. భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు కబ్జాకు వెళ్లే సమయానికి అసలు ఆ భూమి ఇది కాదని ఆ భూమి అక్కడ లేనేలేదని తెలియడంతో టెన్షన్ పది గుండెలు బాదుకొంటున్నారన్నారు.దుద్దెడ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, చిలిముల రామ్మోహన్ తో పాటు,మాజీ ప్రజా ప్రతినిదులు, మరికొందరు వ్యక్తులు మాఫియాగా ఏర్పడి ఈ భూ దందాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారన్నారు. కలెక్టరేట్ ప్రహరీ గోడను ఆనుకొని హైదరాబాద్ రోడ్డుకు కొద్ది దూరంలో ఉన్న సర్వే నెంబర్ 655 తమదేనని తప్పుడు రికార్డులు సృష్టించి జక్కుల రాజు గుండెల్లి ఆంజనేయులు తదితరులు ల్యాండ్ మాఫియాగా ఏర్పడి భూముల్ని విక్రయించారని, సర్వేనెంబర్ 657 లో కూడా ఇదేవిధంగా ఆసైన్డ్ ల్యాండ్ ను, సీలింగ్ లైన్లు తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందిని అధికారులను మేనేజ్ చేసుకుని విక్రయాలు కొనసాగించారన్నారు.గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెనుక వైపు ఉన్న సర్వే నెంబర్ 202 ఆ/6 లో 10 గుంటలు దాని పక్కనే ఉన్న మరో 20 గుంటలు అసైన్డ్ ల్యాండ్ ను సేలంపు అనే దుద్దెడ ఆమ్లెట్ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ వేసి ప్లాట్లు చేసి విక్రయించారని, సిద్దిపేటకు చెందిన పలువురు ఈ ప్లాట్లను కొనుగోలు చేశారని,. అక్కడికి వెళ్తే ఆ సర్వే నెంబర్ భూమి



అక్కడ లేకపోవడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు లబోదిబోమంటున్న పరిస్థితి ఉందన్నారు.కష్టపడి సంపాదించిన డబ్బు భూమాఫియా పాలు కావడంతో వారు తమ డబ్బుల కోసం విక్రయించిన వ్యక్తుల వద్దకు కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్నారన్నారు. సర్వేనెంబర్ 173/ఈ 4/1 లో 1 ఎకరం 1 గుంట, 173/ఈ 4/2/1 సర్వే నెంబర్లు 1 ఎకరం 10 గుంటలు అదే సర్వే నెంబర్లు 24 గంటలు ఆ స్థలాన్ని సేలంపుకు వెళ్లేదారిలో గరుడ వెంచర్ పక్కన ఉన్నట్లు భూమిని చూపి ఇటీవలే పాశం వేమారెడ్డి అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిసిందని, గతంలో ఆరెకటికల పేరిట, రజకుల పేరిట ఉన్న ఈ భూమిని రిజిస్ట్రేషన్ మార్చి విక్రయించినట్లు సమాచారం ఉందన్నారు. నిజానికి ఈ సర్వే నంబర్ల భూమి మరోచోట జీకురు యాదగిరి అనే వ్యక్తి పేరిట ఉందని,ఇట్టి భూమిని మరోచోట చూపించారన్నారు. ఏకంగా ప్రభుత్వ భూములను కూడా రెగ్యులరైజ్ చేసుకోవడానికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని. దుద్దెడ శివారులో ఉన్న సర్వే నెంబర్ 745/ఆ లో 33 గుంటలస్థలంలో దుద్దెడ మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, కొమురవెల్లి యాదయ్య, చిలుముల రామ్మోహన్ మరికొందరు వ్యక్తులు కలిసి ఒక్కొక్కరు 5 గంటల చొప్పున కబ్జా చేసి భూమి చుట్టూ ప్రహరీ గోడలు, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి ఇంటి నెంబర్లు వేసుకున్నారన్నారు. ప్రభుత్వానికి 59 జీవో కింద భూమి రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని. ఈ సర్వే నెంబర్ ఐదులో ఐదుగురు వ్యక్తులు ఈ భూములు కబ్జా చేశారన్నారు. ఈ భూమి విలువ కోట్లల్లో ఉంటుందని. దుద్దెడ టోల్గేట్ నుండి మర్పడగ వైపు వెళ్లే దారిలో కూడా అసైన్డ్ భూములను కబ్జా చేసి ఈ భూమాఫియా విక్రయించినట్లు సమాచారం ఉందన్నారు.దుద్దెడ భూమాఫియా చేస్తున్న అరాచకాల చిట్టా అంతా ఇంతా కాదు దుద్దెడ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ అసైన్డ్, సీలింగ్, బలహీన వర్గాలకు కేటాయించిన భూములను తెలివిగా తమ పేరిట మార్చుకొని భూముల్ని ఆక్రమించుకొని విచ్చలవిడిగా విక్రయాలు కొనసాగించి మోసాలు చేయటమే కాకుండా. కోట్లాది రూపాయలను అర్జించారన్నారు.గత ప్రభుత్వ హయాంలో పెరిగిన భూముల ధరలను ఆసరా చేసుకొని విచ్చలవిడిగా విక్రయాలు చేశారని,ప్రస్తుతం భూభారతి పోర్టల్ లోని లోపాలను ఆసరా చేసుకుని కూడా విచ్చలవిడిగా నకిలీ సాదా బైనామా పేపర్లను సృష్టించి విక్రయాలు చేసి, భూమిని తమ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారన్నారు. ఇటీవల సర్వేనెంబర్ 655 సాదాబైనామా పేపర్ సృష్టించి ప్రభుత్వానికి చెందాల్సిన సుమారు మూడు ఎకరాల భూమిని జక్కుల రాజు అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు సమాచారం ఉందని, ఇక్కడ సుమారు మూడీ ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యిందన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది అధికారులు ఈ అక్రమాలకు ఊతం ఇస్తున్నట్లు సమాచారం ఉందని, దుద్దెడ మాఫియా కోరల్లో చిక్కుకుని డబ్బులు కోల్పోయిన అమాయకులు విలవిల్లాడుతున్నారన్నారు. కలెక్టరేటుకు కూతవేటు దూరంలో ఉన్న దుద్దెడ శివారులో ఇంత పెద్ద ఎత్తున భూములు అన్యాక్రాంతం అవుతున్నా కబ్జాలకు గురవుతున్నా భూమాఫియా అరాచకాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులకు గాని, కలెక్టర్ గాని ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేది ప్రశ్నగా మారిందని, ప్రభుత్వం, జిల్లా రెవెన్యూ అధికారులు, కలెక్టర్ తక్షణమే ఈ భూ కబ్జాపై, భూమాఫియా అరాచకాలపై విచారణ జరిపి సర్వే ధీఢ 745/3, 2020/6,173/ 4/1,173/5 4/2,655, 657, మరికొన్ని గ్రామ శివారులలోని భూముల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను రక్షించాలని, భూములు కొని మోసపోయిన వ్యక్తులకు న్యాయం చేయాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు సంజీవని



సిద్ధిపేటరూరల్ ,జూన్ 12 ,(ప్రజాజ్యోతి):పేదల వైద్య చికిత్సలకు ముఖ్య మంత్రి సహాయ నిధి సంజీవనిలా ఉపయోగపడుతోందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు.సిద్దిపేట పట్టణానికి చెందిన ఆడెపు సాయి చరణ్ హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య చికిత్స పొందుతున్నాడు. చికిత్స కోసం సుమారు 4 లక్షల రూపాయలు అవసరమని ఆసుపత్రి వర్గాలు అంచనా నివేదిక అందించగా, పూజల హరికృష్ణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామిలతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.మంజూరైన 2 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసీ పత్రాన్ని శుక్రవారం సాయి చరణ్ కుటుంబ సభ్యులకు పూజల హరికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా సాయి చరణ్ కుటుంబ సభ్యులు తమకు అందించిన సహాయానికి పూజల హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు వైద్య చికిత్సల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో తమను సంప్రదిస్తే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తానని పూజల హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగ సాంబమూర్తి, దేశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి



సిద్ధిపేట అర్బన్,జూన్ 12 ,(ప్రజాజ్యోతి):జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని, దీనిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధన్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అనుమతులు లేకుండా అనేక పాఠశాలలు నిర్వహిస్తున్నారని, వాటిని గుర్తించి వెంటనే రద్దు చేయాలని కోరారు.ఫీజు నియంత్రణ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే యాజమాన్యాలు సూచించిన దుకాణాల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నారని అన్నారు. పాఠశాల ప్రాంగణాల్లోనే నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల నరేష్, నాయకులు మహేష్, శంకర్, రఘు తదితరులు పాల్గొన్నారు

## ఏఎన్ఎం పోస్టు కు దరఖాస్తుల ఆహ్వానం



సిద్ధిపేట రూరల్ ,జూన్ 12 ,(ప్రజాజ్యోతి):సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇరుకోడు గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఏఎన్ఎం పోస్టు ఖాళీగా ఉందని, అర్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి కొత్త రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసి సంబంధిత సర్టిఫికెట్ కలిగి ఉన్న మహిళలు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హతలు మరియు ఇతర సంబంధిత ధ్రువపత్రాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం తెలంగాణ మోడల్ స్కూల్, మండల విద్యాధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుండాలి



## జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట,జూన్ 12 ,(ప్రజాజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయాలపై అవగాహన

సిద్ధిపేటరూరల్ ,జూన్ 12 ,(ప్రజాజ్యోతి):ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించి బట్ట సంచులు, నార సంచులు, స్టీల్ బాటిళ్లు, చెక్క స్పూన్లు, విస్తరాకుల ప్లేట్లు వంటి పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా నోడల్ అధికారి టి. రవీందర్ సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి , సిద్దిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్లాస్టిక్ వ్యర్థాలు






పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి హానికరమని వివరించారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాపారులు, షాపు యజ మానులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొని ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారికి బట్ట సంచులు, నార సంచులు పంపిణీ చేశారు.

## పాస్ అయిన వారికి ఫీజు తిరిగి చెల్లించాలి

సిద్ధిపేట రూరల్ ,జూన్ 12 ,(ప్రజాజ్యోతి):విద్యా బోర్డులు, విశ్వవిద్యాల యాల మూల్యాంకన లోపాల వల్ల విద్యార్థులు అన్యాయానికి గురవుతు న్నారని యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు అన్నారు. రివాల్యుయేషన్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు చెల్లించిన ఫీజులను తిరిగి చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్కు ఈ-మెయిల్ ద్వారా వినతిపత్రం పంపినట్లు తెలిపారు.ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎల్ఎల్బీ పరీక్షల్లో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులు రివాల్యుయేషన్లో ఉత్తీర్ణులవడం మూల్యాంకన వ్యవస్థలోని లోపాలకు నిదర్శనమన్నారు. పేపర్లు దిద్దే వారి తప్పిదాలకు విద్యార్థులు ఫీజులు చెల్లించడం సరికాదని, రివాల్యుయేషన్లో పాస్ అయిన వారికి ఫీజు రిఫండ్ చేయాలని, నిర్లక్ష్యంగా మూల్యాంకనం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.